15—19, 20—24, 25—29 30—34, 35—39 సం. ల వయస్సు గల వివాహిత స్త్రీలకు క్రమంగా 1.3, 2.1, 3.5, 4.8, 5.8 అనే సంఖ్యలో పిల్లలను కలిగి ఉన్నారు.

క్లుప్తంగా చెప్పాలంటే 35 సం. వయస్సు నిండక ముందే వివాహిత అయిన స్త్రీ సరాసరి 5 మంది పిల్లలిని కంటున్నారు.

పై విషయాలను ఇంతకు ముందు వ్యాసంలో వ్రాసిన విషయాలతో పోల్చి చూస్తే 15 నుంచి 40సం లోపు వయస్సు గల ప్రతి వివాహిత స్త్రీకి 5 నుంచి 6 సార్లు ప్రత్యేక శ్రద్ధ అవసరం.

ప్రతి సం. మనదేశంలో 2,27,23848 మందిపిల్లలు పుట్టడం జరుగుతున్నది. దీని ప్రకారం ప్రతిరోజూ మనదేశంలో 62,000 పైచిలుకు ప్రసవాలు జరుగుతున్నాయి. అంటే ప్రతి 1.4 సెకెండ్లకి 1 జననం సంభవిస్తున్నది.

ఈ జననాలలో ఎంతవరకు తల్లీదండ్రులు ప్రాథమిక వైద్య కేంద్రాలలో నమోదుచేస్తున్నారో అట్టిలిరీ—నర్స్ మిడ్‌వైఫ్‌లు చెయగల్గుతున్నారనే విషయాని పరిశీలిస్తే మ ం ఎంత వెనుకబడి ఉన్నామో తెలుస్తుంది.

—డాక్టర్. కె. వెంకటేశ్వరరావు.

చిన్నతరహా పరిశ్రమలు - వాణిజ్య బాంకులు

ప్లాంటు యంత్రాలు మొదలగు స్థిరాస్తులలో రూ. 20 లక్షలకు మించని పెట్టుబడిగల్గిన వ్యవస్థలను చిన్నతరహా పరిశ్రమలుగా పరిగణించవచ్చు. 'అనుబంధ పరిశ్రమ'లలో ఈ పెట్టుబడి రూ. 25 లక్షలకు మించకూడదు.

మనదేశ స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం పూర్తి పారిశ్రామికీకరణకు గాను ప్రణాళికలను రూపొందించి అందులో లఘు, కుటీర పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఈ పరిశ్రమల అభివృద్ధికి నాంది పల్కింది. ప్రస్తుతం ఈ చిన్నతరహా పరిశ్రమలు దేశ పారిశ్రామిక వృత్తి వెరశిలో సుమారు నలుబది శాతం ఉండడం గణనీయం.

1956 ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి జాప్యానికి కారణాలు- తగినంత సాంకేతిక ఆర్థిక సహాయం. అనుగుణమైన పారిశ్రామిక వాతావరణం లేకపోవడంగా గుర్తించబడి ఈ సహాయ సంపత్తులను తగిన విధంగా అందించడానికి చర్యతీసుకొంటున్నట్లు చెప్పబడింది.

1980 పారిశ్రామిక విధానంలో కూడ, చిన్నతరహా పరిశ్రమాభివృద్ధికి తగినంత ఆర్థిక నిర్వహణాత్మక సహాయాలను రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని పేర్కొనబడింది.

పై రెండు పారిశ్రామిక విధానాలను బట్టి మూడు దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలకు ఆర్థిక, తదితర సహాయ సహకారాలనందించి అభివృద్ధి పరచడానికి దృఢ నిశ్చితంగా వున్నట్లు తెలుస్తున్నది దేశవ్యాప్తంగా నిర్మించబడియున్న వాణిజ్య బాంకులు, ఇతర ఆర్థిక సహాయ సంస్థల ద్వారా ఈ గమ్యాన్ని అందుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది తద్వారా దేశ ఆర్థిక పరిస్థితిని పీఠికలించడానికి పాంతీయ పారిశ్రామిక అసమానతలను తొలగించడానికి వీలవుతుంది. పై విధానాలవల పారిశ్రామికవ్యవసాయకుడు వాణిజ్య బాంకులద్వారా సులభంగా ఆర్థిక సహాయాన్ని పొందగలరని ప్రభుత్వం ఆశించింది.

పారిశ్రామిక వ్యవస్థాపకులకు హెచ్చు పాయలో సహాయాన్నందించే నిమిత్తమై, 1980 కొత్త పారిశ్రామిక విధానంలో కేంద్ర ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమల శీర్షిక కిందనున్న పరిశ్రమల జాబితాకు అదనంగా మరిన్ని పరిశ్రమలు చేర్చి మొత్తం సంఖ్యను 834కు పెంచింది.

చిన్నతరహా పరిశ్రమల శాఖలో తక్కువ పెట్టుబడితో హెచ్చు ఉత్పత్తి యే గాక ఎక్కువ మందికి వుపాధి కలిగించడానికి వీలౌతుంది గాబట్టి జాతీయ పారిశ్రామిక విధానంలో ఈ శాఖకు అత్యంత ప్రాధాన్యత నివ్వడమైనది ఈ విధంగా చేయడం మూలాన దేశవ్యాప్తంగా యున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి వీలవుతుంది గనుక ఈ శాఖకు హెచ్చు ప్రాధాన్యత నివ్వడం సమంజసం.

చిన్నతరహా పారిశ్రామికులు విదుల్కొంటున్న ప్రధాన సమస్య - సరియైన అదనపు పెట్టుబడిని సమకూర్చడం ఈ సమస్య చాల కాలంనుండి అపరిష్కృతంగానే వుండిపోతున్నది.

జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఈ పారిశ్రామిక విభాగపు ప్రాముఖ్యతను, ఈ శాఖకు ఆర్థిక సహాయ మందించడంలో వాణిజ్య బాంకుల ప్రముఖత తను గుర్తించి చిన్నతరహా పరిశ్రమలకు ఈ బాంకులు అందించే సహాయ కార్యక్రమాలను కొన్నింటిని వెలుగులోనికి తేవడానికి ఇచ్చట ప్రయత్నించడం జరిగింది

(ఇంకావుంది)

—జి సోమసుందరం

— డా సి. ఎస్. మునిరామప్ప

లెక్చరర్ల దయనీయ స్థితి

అయ్యా, విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులకు బి.ఎ, బి.కాం. బి.ఎస్సి. డిగ్రీ పరీక్షలు నిర్వహిస్తున్నందుకు నేతనము ఇవ్వడము లేదు. మహాదేవ్ల సర్వేసు పూర్తి చేసిన వారికి యు.జి.సి. వేతనాలు అమలు పరచబడ్డాయి. ఆ వేతనాల అమలు ఒప్పందంలో పరీక్షల నిర్వహణకు వేతనము ఇవ్వకూడదన్న ఒక నిబంధన ఉంది. దీని ప్రకారం యు.జి.సి. వేతనం పొందుతున్న వారికి వేతనము ఇవ్వడము లేదు. పైగా ధరలతో మండుతున్న కాలమాన పరిస్థితుల్లో ఇలాంటి లఘు వేతనము లెక్చరర్లకు ఇవ్వకపోవడం న్యాయంగా కనిపిస్తుంది.

విశ్వవిద్యాలయం వారు ఎన్నో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి కరస్పాండెన్స్ కోర్సులాంటి కొంగ్రొత్త విధానమును ప్రోత్సహించి ప్రైవేటుగా పరీక్షలు వ్రాసే వారికి అమిత ప్రోత్సహముకలిగించడంతో గతంలో కంటే ఈనాడు ప్రైవేటుగా పరీక్షలు వ్రాసే అభ్యర్థుల సంఖ్య రెట్లు పెరిగాయి. వీరందరికీ పరీక్షల నిర్వహించాల్సింది అధ్యాపకులే అయినప్పటికీ యీ పని అధ్యాపక విధులలో ఒక భాగమనుపేరుతో ఒక్క పైసా కూడా ఇవ్వడము లేదు. ఈ సందర్భంలో అధ్యాపకులు పరీక్ష విధులకు హాజరు కాలంటే చాలా ఖర్చు అవుతుంది. అంటే రిక్షాల్లాంటి ప్రయాణపు ఖర్చు బోలెడవుతుంది. ఈ విషయంలో అధ్యాపకుల బాధలు చెప్పనలవి కాదు. కళాశాలకు కాస్తంత దూరాన ఇల్లు ఉంటే కనీసం 5రూ.లు తక్కువ ఖర్చు కాదు. పోనీ యింత కష్టపడి చేస్తున్నందుకు డబ్బులు ఇవ్వకపోతే సావిస్తండి కనీసం నాలుగు రోజులు అదనంగా వేతనంతో సెలవులు ఇస్తారా అంటే కుదరదు అంటున్నారు. గతంలో ఈ విధులకు వేతనం ఇచ్చేటప్పుడు కాస్త అర్థంలో పని అంటే అనుమతించే వారు. కాని ఇప్పుడు తప్పని పని అంటున్నారు. ఆరోగ్యం పని లేదంటే డాక్టరు సర్టిఫికేటు రీసుకు నమ్మంటున్నారు. ఇలాంటి దయనీయ పరిస్థితి ఇక ఏ డిపార్టుమెంటులోను ఉండదేమో. ఈ ఉద్యోగానికి అధిక సెలవులున్న పేరేగాని, పరీక్షలిలా మధ్య కాలంలో జరుపుతున్నందున సెలవులనుభవించిన వీలు లేదు. జీతాలు పరిగా రావు. కుక్క ఎక్కిడికీ పిల్లలేని కడు దుస్థితి. విశ్వవిద్యాలయాధికారులు కరుణించి కనీసం వేతనమైనా మంజూరు చేసే ఎండుతున్న పేదలో జల ధారలు లెక్చరర్లు దిగ్గుణీకృతోత్సాహంతో పని చేయగలరు.

డి. రమణయ్య, లెక్చరర్, వి. టి. కళాశాల, రాజమండ్రి.

అందమైన అబద్ధం

అయ్యా, 7.6.81 ఆంధ్ర పత్రికలో శ్రీ ఎస్. స్వామిగారు 'అందుకే వేదాంతం అంతా "కవిత్వం— ఒక అందమైన అబద్ధం" అని అంటారు. అని వ్రాసినారు. "విశ్వశ్రేయః కావ్యం" అని కూడా వినుటున్నాము.

త్రేతాయుగములో వాల్మీకి మహర్షి రామాయణము పది తలలను, కృతయుగములో వేదయుగములు పరిమిత నామరూప గుణములు లేని సృష్టికర్తయైన శక్తిని ఈశ్వరి, ఈశ్వర బ్రహ్మాది నామ రూప గుణాదులు కల్పించినారు. మానవ మనశ్శాంతి కొరకు కల్పింపబడిన ఈ 2 రకముల కల్పనలలో నేదిఎక్కువఅందమైనది? ఏది ఎంతవరకు విశ్వశ్రేయమైనది ? ఎట్లు ?

వాస్తవ జగత్తు కన్న కవితా జగత్తు సుందరమైనది"అని శ్రీ స్వామిగారు చెప్పినారు. వాస్తవ జగత్తు బడుదుడుగలుగా ఉండును. కవితా జగత్తులో కని వీనిని లేకుండాజేసి అందరును తన కల్పనలతో ప్రశాంతము చేయుచుండును.

దాని ఆ కల్పనలు గల కావ్యము నిజముగా విశ్వశ్రేయము కాగలదా ? ఇదెంతవరకు కాగలదు ? విశ్వశ్రేయస్సుకు ఆ అబద్ధ కవిత్వం పరిపోతుందా ? ప్రజా ప్రభుత్వములు, చాల భాగము కేవలమానవ కల్పితమైన నోట్లు నాణెములు మొదలగు ధనములు అందిస్తున్న, అవగా కొంత వరకు దుర్వినియోగకరములైన అబద్ధములే గదా. వానిని గురించి వ్రాయబడిన గ్రంథములను కావ్యములనవచ్చునా ?

కావ్యము భాషకు, మనస్సుకుమాత్రమే సంబంధించినది అంటారేమో విశ్వశ్రేయస్సును కలిగించునగుచో అని అందుమైగా ఉన్నంత కాలము విశ్వశ్రేయస్సు కలిగించునంత కాలము అలాంటి అబద్ధములను మాత్రము ఏ రాజ్యములు, తత్కర్తలను కవులు అని ఏలి అడగూడదు ?

వాకి ప్రస్తుతమున్న రాజకీయ వేత్తలు, ఆర్థిక వేత్తలు అనుపేర్లు, వాని సద్వినియోగ దుర్వినియోగములను బట్టి వారికి సుకవులు దుష్కవులు అని చెప్పవచ్చునవియేనా ప్రస్తుత జలంపు.

కాని ఏ పరిస్థితులలో నేవిని సహకారములతో అని విశ్వశ్రేయస్సుమును కలిగించగలవు? అనలు విశ్వశ్రేయ మనగా నేమి ? ఈ మొదలైన విషయములను నిజముగా విశ్వశ్రేయస్సును కోరువారు వారందరు ఆలోచించవలసి యున్నది.

డి. పూర్ణచంద్రరావు, రిటయిర్డ్ కరణంగారివీధి, పామర్రు (కృష్ణా) — 521 157].

ప్రభుత్వము వారికి విజ్ఞప్తి

అయ్యా, 30.5.1981 సం.న ఆంధ్ర పత్రిక లేఖలో శ్రీ వేంకటప్పయ్యగారు [తెలి] విమర్శించిన పెన్నవర్గ పెన్నస్సులో వ్యత్యాసాలువివరీకరించినందుకువారెంతయు అభినందనీయులు. వారు సూచించినట్లుగా పెన్నస్సులోను, గ్రాట్యూటీ, ఎగ్రేరాలు పొందుటలోను చాల మంది పెన్నస్సు అమిత పన్నుమునకు గురైనవారున్నారు. వారి సూచన మేరకు ఉపాధ్యాయులతో సహా అన్ని తరగతుల పెన్నర్లకు నెల 1కి రు 300ల (మూడు వందలరూపాయిలు) పెన్నను నిర్ణయించి సత్వరమే ఉత్తర్వులు జారీచేసి, ఈకరువు రోజులలో పెన్నవర్గమను ఆదుకోగలందుకు కెతయు ప్రభుత్వము వారికి విజ్ఞప్తి చేయుచున్నాము.

ఎస్.వి. రామారావు, రిటైర్డుటీచరు, దామర్లకోట. ఇతరులు,

చేనేత వస్త్రాలు

అయ్యా, పండుగ పబ్బాలన్నా, పెండ్లి పేరంటాలన్నా చేనేతవారికి అని ఎంతో శుభ దినాలు. ఎన్నాళ్ల నుంచో పేరుకుపోయిన వస్త్రాలన్నీ అప్పుడు భర్తవతవి. ఆ స్థితి మారింది. పెండ్లి పేరంటాలకు వరుడు ధరించే దోవతులు, కండవాలు మానేసి ప్యాంట్లు, షర్టులు ధరిస్తున్నారు. పెండ్లి కుమార్తెలు కూడ చేత చీరలకు బదులు ఏటెర్లిన్ చీరో కట్టబడుతున్నారు. పెట్టుబడుంకు కూడా అవే చీరలు వాడుతున్నారు. పండుగ పబ్బాలకుకూడా చేత బట్టం వాడుక చాలవరకు తగ్గింది. మొదటి రెండు మూడు ప్రణాళికలలో మిల్లులవారు తయారు చేసే వస్త్రములలో కొంత భాగం విదేశములకు ఎగుమతులకే అని చెప్పారు. కాని ఆ మాట ఇప్పుడు మిల్లులవారు పాటించుటలేదు. ప్రభుత్వంవారు ఆవిషయంపట్టించుకొనుట లేదు. అయితే పట్టుదారో తయారు చేసే వస్త్రాలపై ప్రజలకు కొంత మోజు ఉంది కాని వాటి ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండవు. బంగారం, వెండి ధరలు పెరగటంతో బరీ చేనేత వస్త్రాలుకూడా ధరలు పెరిగి ప్రజలు కొనటం కష్టమైంది. మాలు రంగుల ధరలు విపరీతంగా పెరిగి అందుబాటు కాందువల్ల ఏ రకాలు వేయాలన్నా చేనేతవారికి పెద్ద సమస్యగా తయారైంది. అయితే మనదేశ పరిస్థితి ఏ విధంగా ఉన్నా విదేశాలలో చేనేత వస్త్రాలకు కొంత గిరాకి ఉన్నందువల్ల చేనేతవారు ఎలాగోలాగున జీవనం చేయగల్గుతున్నారు. పైజీరియా దేశంలో నాడబజే పట్టి మార్కు, అవ్వయ్యారు వస్త్రాలకుకూడా కొంత మార్కెట్టు ఉండుట చేత కొన్ని వేల మగ్గాలు ఆ రకాల చేనేత వస్త్రాలపై లాభపడి జీవనం చేస్తున్నారు. ఇవి కాక లుంగీలు, మొదలైన చేనేత వస్త్రాలు కూడా విదేశాలకు ఎగుమతి చేయబడానికి ఎంతో అవకాశముంది.

మొట్టమొదటనుంచి ముస్లిం ప్రజలు సౌందర్య పిపాసులు కావటం వల్ల పని తనం కల చేనేత వస్త్రాలపై ఎక్కువగా మక్కువ చూపేవారు. ఈనాడు ప్రపంచంలో మారు కోట్ల పైగా ముస్లిం జనాభా ఉన్నారు. ఈనాడు సంపన్న దేశాలుగా మారిన గల్ఫు దేశాలకు మనకు సత్సంబంధాలు వాడా ఉన్నవి. సాధారణంగా ముస్లిములంతా మనలాగ దోవతులు కాక లుంగీలలాంటి వస్త్రాలే ధరిస్తూ ఉంటారు. అలాంటి దేశాలకు మనం లుంగీలు ఎగుమతి చేస్తే ఎంతయినా మార్కెట్ ఉంటుంది. మొన్న చేనేత మంత్రిగారు 12 లక్షల రూపాయలు ఖరీదు చేసే చేనేత వస్త్రాలను ఎగుమతి చేసినట్లుచెప్పారు. అయితేఅది అత్యల్పమని చెప్పారు. మన ప్రభుత్వం మన విదేశ రాయబారుల ద్వారా ప్రయత్నం చేస్తే 12 కోట్ల విలువ గల చేనేత వస్త్రాలు ఎగుమతి చెయవచ్చు. ఇప్పటికే మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రాంతముల నుంచి చేనేత వస్త్రాలు ముస్లిం దేశాలకు విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం శ్రద్ధ వహించి పై దేశాలకు లావాదేవీలు జరిపి చేనేత వస్త్రాల ఎగుమతికి పూనుకుంటే ఈనాడు మనదేశంలో ఉన్న కోట్లాది చేనేత వస్త్రాల నిల్వలు తరగిపోవటమే కాక వేలాది చేనుగ్గాల వారికి పని లభిస్తుంది. ఈ విషయాన్ని మన చేనేతమంత్రి శ్రీగోగినేనినాగేశ్వరరావుగారు ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి చేనేత వస్త్రాల ఎగుమతి మార్కెట్టు విషయమై శ్రద్ధవహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

—అక్కురి కోటయ్య, పేరాల, చీరాల. [ప్రకాశం]

1000 లో ఏమవుతుంది?

అయ్యా బీహార్‌లో, రైలు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ కేదార్ పాండే ఒక్కొక్క కుటుంబానికి రూ. 1000 చొ.న. ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. కాని రూ. 1000లో ఏమౌతుంది? ఒక్కొక్క కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 2000 చెల్లించి, వారి కుటుంబ సభ్యులకు ఒక దారి చూపిస్తే బాగుండును. పాపం! నిండు ప్రాణాలు పోగొట్టుకున్నారు.

యం. జె శంకర్ రావ్. 3—2—5 ముక్కొడిపేట, హిందూపురము 515201.

మహిళావాణి

1 సంఘాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలలో ఈ వరకట్నం ఒకటి.

2 అనాదిగా ప్రజలలో పేరుకుపోయిన కులమత జాతి విభేధాలను తొలగించుటకు ఈ వర్ణాంతర వివాహాలు తోడ్పడతాయని చెప్పవచ్చు.

3 యువతి యువకులు ఒకరినొకరు అర్థం చేసుకుని తమ భవిష్యత్తు నిర్మాణంచేసుకొనుటకు ఈ ప్రేమ వివాహాలు ఉపకరిస్తాయి.

4 నేటి సినిమాలు డబ్బుపెట్టి తీసేవిగానే ఉన్నాయి తప్ప ప్రజలకుఉపయోగకరంగాలేవు.

5 ఏ పాత్రనైనా అవలీలగా చేసి ఆ పాత్రకు జీవం పోయగల నటి జయసుధ నా అభిమాని.

6 చక్కగా పాత్ర పోషణ చేయగల నటుడు శోభన్‌బాబు. నా అభిమాన నటుడు

7 ఈ సృష్టి అంతా ఎలా జరుగుతోంది అనే ప్రశ్న వేస్తే ఏ సైన్సు చెప్పలేని జవాబు దేవుడున్నాడు.

8 నేటి నవలలు: సమాజశ్రేయానికి దూరంగా ఉంటున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

9 నా అభిమాన రచయిత్రి కె. రామలక్ష్మి.

10 ఎన్.ఆర్. నంది నా అభిమాన రచయిత.

11 స్వలాభాపేక్షకు లోబడి పోయినవి రాజకీయాలనంటే మీరూ, అంగీకరిస్తారను కుంటాను

12 దేశాన్ని సమర్థవంతంగా పరిపాలిస్తున్నా ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని నిలిచిన ఏకైక నాయకురాలు మన ఇందిరాగాంధి నా అభిమాన రాజకీయ నాయకురాలు.

13. నా అభిమాన రాజకీయ నాయకుడు లాల్‌బహదూర్ శాస్త్రి.

14. ఆకాశంకన్నా ఎత్తు ఏదైనా ఉంటే అంతకు ఎగిరి పోతాయేమో అనిపిస్తోంది మన ధరలు..

15. నేటి విద్యా విధానం విద్యార్థుల కొరకు కాక, అధికారుల కొరకు వలె ఉండడం శోచనీయం.

టి. అప్పపూర్ణ, అవకాపల్లి.

1 పరిణామం: అడ పిల్లగా రంగం అవస్థలు యుక్తవయసు గమనించి గట్టిగా శ్రమ లేకుండేదా!

2. వర్ణాంతర వివాహాలు: మనుష్యులలో వర్ణాంతర భేదాలు నశించినట్లయితే ఇవి సహజరీతిలో అవగలవేమో.

3. ప్రేమ వివాహాలు: ఇవి జరుగుట వలన అయిన వారికి దూరమగుటయే గాక వారి కూడా సుఖపడుటలేదు.

4. నేటి సినిమాలు: కళ్లజోడెట్టిన వివాదానికి మాత్రం ఉపయోగ పడుతున్నాయి.

5. నా అభిమాన నటి: పాత్రకు తగినట్లు నటించ గలిగే సుజాత.

6. నా అభిమాన నటుడు: ఏ పాత్రలోనైనా జీవించ గలిగే చంద్రమోహన్.

7. దేవుడు: లోకంలో అతీతమైన శక్తి రూపంలో ఉన్నాడని నమ్ముతాను.

8. మన నవలలు: చదువుతున్నంతసేపు పూహాలోకంలోకి తీసుకెళ్లడం తప్ప ప్రత్యేకత కన్పించుటలేదు.

9. నా అభిమాన రచయిత్రి వాసవ్వాని కళ్లకు కట్టినట్లు రాయగలిగే కె. రామలక్ష్మి.

10. నా అభిమాన రచయిత అత్యంతం సస్పెన్స్ కూర్చి రాయగలిగే చివుకుల పురుషోత్తం.

11. నేటి రాజకీయాలు: కుతంత్రాలతో కూడి ఉన్నాయి

12. నా అభిమాన రాజకీయ నాయకురాలు: ఇందిరాగాంధి

13. నా అభిమాన రాజకీయ నాయకుడు: నీలం సంజీవరెడ్డి

14. నేటి వెలలు: కాలపెట్టాన్నిమించి పరిగెడుతున్నాయి.

15. నేటి విద్య: డిగ్రీలు చేపట్టుటకు మాత్రమే పనికొస్తున్నాయి.

వై. సంధ్యారాణి, నూజివీడు.

మనసినిమాలు

మన సినిమాలు శీర్షిక క్రింద ప్రచురించిన లేఖలు ప్రాపిత వారికి ఇష్టమైన పారితోషికం బదులుగా ఇకపై ఒక వెంట్రోజు ఫొటో ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.

విలన్‌కే మందు !

రేఖలు

చిత్రపటాలు

రంగస్థల నటుడు

సి హెచ్. బాలకృష్ణ

బాలకృష్ణ 1944లో నాటక రంగంలో ప్రవేశించారు. బందరు సాయుడు, బండారు కనకలింగేశ్వరరావు, సి.ఎస్.ఆర్. ఆంజనేయులు ప్రభృతులతో కలసి పౌరాణికాలు, సాంఘిక నాటకాలలో నటించాడు. పల్లారి బాలకృష్ణ



గారి ప్రోత్సాహంతో బాలకృష్ణ నాటకరంగంలో ప్రవేశించారు.

కామెడీ వేషాలంటే యిష్టం ఆయనకు. గండిపోట్ జోగినాథంగారు, కోమారుపాటి రామారావుగారూ నాటకరంగంలో ఆయనకు గురువులు.

కామెడీ వేషంలేదు ఎందుకని ఇష్టం అని అడుగగా "తాను నవ్వకుండా, ప్రేక్షకులచేత నవ్వించి, వారి మనస్తాపాన్ని తగ్గించడానికి కామెడీ పాత్ర ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. ఆయన జన్మస్థానం లాయకుదురు. వృత్తిరీత్యా గంటూరి గూడెంలో స్థిరపడ్డారు.

'నవతామర' అనే నాటకం బాలకృష్ణ వ్రాసి మద్దాల రామారావుగారికి ఇచ్చాడట. ఆయన ఆ నాటకాన్ని ఇప్పుడు కూడా ప్రచురిస్తున్నాడట. బాలకృష్ణకు సెక్కు సన్మానాలు జరిగాయి. 'హాస్య కళావధంగా' అనే బిరుదు లభించింది. కీర్తిశేషుడు కర్రారి శివరావు 1972లో దాసాప్పన్నకు 'హాస్యరత్న' అనే బిరుదు ఇచ్చాడు. సక్కుబాయి, చింతామణి, పాదుసంసారం, తులాభారం, సరకాసుర, అలంధర వంటి నాటకాలలో బాలకృష్ణ ఇప్పుడు కూడా నటిస్తున్నారు. ఆయన దగ్గిర ఆయా రంగుల చాలామంది యువకులు సెక్కు పాటీలలో పాల్గొనడానికి తయారు గెలుచుకున్నారు. ప్రస్తుతానికి రంగంలో ప్రవేశాలు నడిపేటప్పుడు సాంఘిక విద్యార్థి సంఘపు నటులు నటించడం లేదని ఆయనకి బాధ ప్రకటించారు.

—వి. ఎస్. అవధాని

గంటల పంచాంగం

(శ్రీ దుర్మతినామ సం వ్యష్టి బ. పంచాంగం)

1981 - సం. జూన్ 22: సోమవారం, బ. పంచమి: రా. 12.30, తదుపరి: రా. 10.43; వర్జ్యం లేదు.

1981వ సం. జూన్ 23 : మంగళవారం, బ. షష్ఠి: రా. 11.32, తదు: రా. 10.51, వర్జ్యం: ఉ 5.57 మొదలు 7.33 వరకు. తె. 5.08 మొదలు.

ఇన్‌స్పెక్టర్ గరుడ్ * బొమ్మలు: ప్రదీప్ సాహె * తప్పిపోయిన శాస్త్రవేత్త

కష్టంధి కొండ

యామిజాల పద్మనాభ స్వామి

25వ సర్గ

తవేష్టా నను నామ్నైరా
భార్యా శ్చంద్ర నిభాననాః

ఏరంతా చక్కదనాల మక్కువ లాంటి వారు మక్కువ రేనిని పోలిన ముద్దు మొగాల నీ మగువలం. నీ దిగులు పోగొట్టవేమి ?!

ఇదానీం నేక్షసే కస్మాత్
సుగ్రీవం స్థవగేశ్వరమ్ 43

ఇదుగో వానరాధిపుడు నీ తమ్ముడు సుగ్రీవుడు. ఇతడ్ని చూడవేమి?

ఏతే హి సచివా రాజన్!
తార ప్రభృతయః స్త్రియ
పురవాసీ జనశ్చాయం
పరివార్య సరోజనమ్ ! 46

మిత్రత్వమ్ నాప్ స్థవగమ్
యథోచిత మరిందమ !
తతః క్రీడా మహో నిత్యా
వనేషు మదనోత్కటాః 47

ఇదుగో నీకు తారుడు మొదలయిన నీ మంత్రులు. వీరంతా కిష్కింధ పురవాసులు గుమికూడి నీ మాట కోసం వేచి ఉన్నారు. కళ్ళెత్తి చూడు వారి వారికి చెప్పవలసినవి చెప్పి యథోచితంగా హాటాటి నీరసందరినీ త్వరగా పంపించు. ఆ తరువాత మనం స్వేచ్ఛగా సచివాసముగా తోటలలో విహరిస్తాము.

ఏవం విలపతీ తారాం
పతితోక పరిష్వజ్య
ఉత్థాపయం మిమ్మతిత
వానర్య శ్రోణి కర్షితాః 48

ఇలాగు ఏడుపూ నిండు మ్రుతి లేని శోకముతో విలపిస్తూన్న తారను అలాగ ఎడుపూ వ్రాలి వానరాంతలు అక్కడినుంచి లేవనెత్తారు.

సుగ్రీవేణ తతః స్త్రీణ
నిజం గతిక నీ లుం గదన్

చితా మారోపయా మాస
శోకేనాభి ప్లుతేంద్రియః 49

తరువాత అంగదుడు తండ్రి కోసం ఏడిచి ఏడిచి కడకు పెద్దిం పోదార్చుతో కొంత తేరుకుని సుగ్రీవుని సహాయముతో తండ్రి కళేబరమును చితిపైకి ఎక్కించాడు

(సశేషం)

మాడూరి సమస్య

(ఈ క్రింది మా వూరి సమస్య పంపిన వారందరికి ఒక వెంట్రోజులపాటు ఆంధ్ర పత్రికి పంపులేవని, శాకల్యాన్ని ఇట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపాలి.)

ఉప్పు కాయల పెంట

600 దాకా జనాభా కలిగిన మా వూరికి నుంచి నీటి సదుపాయం లేదు

జి. శ్రీనివాసరావు, ఉప్పుకాయల పెంట, పయా పీటేలు, విశ్వనాథపల్లి గుంటూరు జిల్లా (చిరునామా)

హాస్పిటల్

ఖమ్మం అడ వారికి పొయిగాలి సదుపాయం లేదు.

బరుసటి రామచంద్రరావు, రామలింగంగారి కుమారుడు, మాడూరి, (ఎం గుడి)

లోకుమూడి గరువు

మా వూరికి నుంచి నీటి సౌకర్యం లేదు.

కె.వి. కాశీనాథ దాసు, లోకుమూడి గరువు, పైకిలారు రంగారావు, (వ్రా-)

కూచిపూడి నృత్య సిలబస్

విశాఖపట్నం, జూన్ 21 : కూచిపూడి నాట్యంలో స్థిర ఛాయిదును దృష్టిలో ఉంచుకుని అవసరం ఉంటే చూపాలి కాబట్టి [illegible] యింలో మనం ఎటువంటివి [illegible] నాట్యానికి ప్రత్యేకంగా ఒక సిలబస్ [illegible] తయారు చేయడానికి [illegible] వచ్చింది. కూచిపూడి నాట్యాన్ని ఒక [illegible] తయారు చేయడానికి [illegible] [illegible] ప్రసాదం, ప్రసాదం [illegible] శ్రీ వేదాంతం [illegible] [illegible] తయారు [illegible] అన్నారు" అని [illegible] రామకృష్ణ చెప్పుకొచ్చారు

[illegible] అల్పూర్ హోటల్‌లో సమావేశపరిచిన విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు : 'పాఠశాలలో పాట్యాంశంగా కూచిపూడి నాట్యాన్ని ప్రవేశపెట్టడం అభిప్రాయం ఉంది. ఇది అమలు చేయడానికి కూచిపూడి వృత్యం చేస్తే టీచర్లు కొరత ఉంది. వో పదిమంది ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్యులు మినహా మిగిలిన నాట్యాచార్యులు సాధారణ [illegible] లేరు. కనుక కూచిపూడికి సిలబస్ తయారు అవగానే ఉపాధ్యాయులని తయారు చేసే కార్యక్రమం చేపట్టబడుతుంది. ఈ కార్యక్రమం పూర్తయ్యాక నాట్యకళాకారులను తయారు చేసే కార్యక్రమం చేపడతామని శ్రీ పట్టాభి రామకృష్ణ వివరించారు.

ఆయన [illegible] అన్నారు : నిజానికి [illegible] అనే పేరు ఇటీవల కాలంలో ఏర్పడింది. అంతకుముందు ప్రాంతంలో ఉన్నట్టి కర్ణాటకం (పురుషులు చేసే వృత్యం) "కన్నేరి నాట్యం" (కోనిళ్లలోనూ, రాజ దర్బారులలోనూ స్త్రీలు చేసే నాట్యం), తమిళ దేశంలో "దాసీ ఆట" అని అనే వారు పూర్వకాలం కోనిళ్లలో దేవదాసీలు చేసే నాట్యాలు 'పాంచరాత్రాను కాస్త్రం' ప్రకారం చేసేవారు. తర్వాత శైవ ఆలయాల్లో ఏ విధమయిన నాట్యం చేయాలో, వైష్ణవ ఆలయాల్లో ఏ విధమయిన నాట్యాలు చేయాలో, ప్రాతః కాలంలో పంధ్యారతి సమయంలో ఎటువంటి నాట్యం చేయాలో శాస్త్రప్రకారంగా నిబంధనలు ఉండేవి. ఇవి పరిశీలనలకు అవసరించేవారు" అని శ్రీ పట్టాభి రామకృష్ణ అన్నారు

"విజయనగరంలో నిలిచిన ప్రాచీన కళలలో కత్తిసాము" ఒకటి ఈ కళాకారులను హైదరాబాదు తీసుకువెళ్లి జాతీయ ప్రదర్శనలో ఇందిరాగాంధీ లక్ష్యంగా సమర్పించారు. వారి సమక్షంలో ఈ కత్తిసాము ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రతి ఏటా ఆంధ్రలో మారుమూల ప్రాంతాలలో పుణ్య పదమ్ను ఏర్పాటుచేయగలిగితే [illegible] సంవత్సరం [illegible] విశాఖపట్నం [illegible] [illegible] [illegible]

క్రీడారంగం

ఆస్ట్రేలియా పైచేయి

వాటింగ్‌టన్, జూన్ 21 ఇక్కడ ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ప్రిడెంట్ కప్ మ్యాచ్‌లో వర్షం మూడవ రోజు ఆట నిలుపుదలకు ఇంగ్లాండ్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేసింది. అంతకు ముందు ఆస్ట్రేలియా జట్టు తొలిటి ఇన్నింగ్స్‌లో 179 పరుగులకు ఆలౌటయింది.

ఇంగ్లాండు మొదటి ఇన్నింగ్స్ 185

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ : జి. ఎం. డిడ్ 0, జి. డైసన్ 5, జి. ఎస్. యూలర్ 13, కె. జి. కాంప్ 7, టి. చాపెల్ 17, ఎ. బోర్డర్ 63, ఆర్. మార్ష్ 19, జి. ఎన్. లాపన్ 14, డి. విని 12, ఆర్. హోగ్ 0, టి. ఆల్డ్‌మన్ [నాటవుట్] 12, అదనపు పరుగులు 17, మొత్తం 179

గ్రావ్స్ డిలీ 20—7—38—3 బాబ్‌సన్ 30—14—47—3, హెల్డిక్ 20—7—43—2 బోథమ్ 16—5—6—34—2.

వికెట్ల పతనం 1—0, 2—21, 3—21, 4—33, 5—64, 6—89, 7—110, 8—147, 9—152.

ఇంగ్లాండ్ రెండవ ఇన్నింగ్సు జియాఫ్ బాయ్‌కాట్ 4, గ్రావ్‌స్‌గూబే 6, బాబా బాల్మాన్ 0, డేవిడ్ గోవర్ 26, మైక్ గాటింగ్ 15, ఇయాన్ బోథమ్ [బ్యాటింగ్ 12], పీటర్ విలీ 13, పార్ట్ డ్రేక్ [బ్యాటింగ్] 0, అదనపు పరుగులు 7, మొత్తం 6 కి 94

వికెట్ల పతనం : 1—12, 2—12, 3—13, 4—39, 5—61, 6—99

బౌలింగ్ : విలీ 12—1—33—3. ఆల్డ్‌మన్ 141—2—46—3 హోగ్ 3—1—8—0.

ముట్నూరు నిందితులు నల్గురి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 21 : గత 9వ తేదీన చేత్రాలు సమీపంలో ముట్నూరు గ్రామంలో 2 కులాల వారికి జరిగిన తీవ్ర సంఘర్షణల నేపథ్యంలో గుంటూరు పోలీసు ఎడిషనల్ సూపరింటెండెంట్ శ్రీ ఉమాశంకర్ జోషి, పలు గ్రామాలపై దాడులు జరిపి పలువురిని అరెస్టు చేశారు. ఆ రోజు ఘర్షణలో ఉపయోగించబడిన ఈటెలు, గొడ్డళ్లు, కొడవళ్లు, కర్రలు ముట్నూరు గ్రామంలో పట్టుబడ్డాయి. తెనాలి డి. ఎస్. పి. ఆధ్వర్యంలో ఆ గ్రామంలో రాత్రింబగళ్లు తీవ్రమైన కాపలా జరుగుతున్నది.

ఏడవ తరగతి పరీక్షల ఫీజులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 21 : ఏడవ తరగతికి తిరిగి జరిపే పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు రుసుం కట్టేందుకు గడువు జూన్ 22వ తేదీ వరకు పొడిగించబడిందని, తిరిగి పొడిగింపు ఉండబోదని జిల్లా విద్యా శాఖాధికారి ప్రకటించారు.

బయ్యారంలో ఎరువుల డిపో ప్రారంభం

ఇల్లెందు, జూన్ 21 మధిపుల్ల తాలూకా బయ్యారం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర ఎరువు డిపో స్థానిక వ్యవసాయ అధికారి శ్రీ వి. కృష్ణప్రసాదు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు స్థానిక గ్రామీణ బ్యాంకు మేనేజరు శ్రీ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ శ్రీ లావుడ్యా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక పెద్ద రైతులు శ్రీయుతులు బోడ్డు రామయ్య, తిరుమల వంటేరు రెడ్డి మాట్లాడుతూ లభించిన వ్యవసాయానికి ఎరువులు ఉపయోగించే ఈ మారుమూల గ్రామములో ఈ ఎరువు డిపో ప్రారంభంతో రైతులకు ఎంతో మేలు చేకూరిందని తెలిపారు.

డిప్యూటీ రీజినల్ పి. ఎఫ్. కమిషనర్

గుంటూరు, జూన్ 21 : గుంటూరులోని డిప్యూటీ రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనరుగా శ్రీ డి. డి. దేష్‌ముఖ్ 15వ పదవీ బాధ్యతలు చేపట్టారు. కృష్ణా, ప్రకాశం గుంటూరు జిల్లాలోని సభ్యులు అలండల్ పేట 4వ లైనులో గల ఆఫీసులో తమ సమస్యలను పనిదినాలలో 10—5 గంటల మధ్య శ్రీ దేష్‌ముఖ్‌కు తెల్పుకొనవచ్చును. కార్యాలయం ఫోన్ నెంబరు 23921.

పామర్రులో అర్బన్ బ్యాంకు శాఖ

గుడివాడ, జూన్ 21— రాష్ట్రంలోని అర్బన్ బ్యాంకులతో వ్యాపారాభివృద్ధిలో రెండవ స్థానం ఆక్రమించి, వినూత్న రంగంలో ఎన్నో యోగ్యతా పత్రాలను అందుకున్న గుడివాడ అర్బన్ బ్యాంకు పామర్రులో ఒక బ్రాంచిని ఏర్పాటు చేయనున్నట్లు బ్యాంకు అధ్యక్షులు శ్రీ రావి శోభనాద్రి తెలిపారు.

ఎంతో వ్యాపారాన్ని పెంచి లాభాలను గడిస్తున్న యీ బ్యాంకు రూరల్ ప్రాంతాలలో ఒక బ్రాంచిని ఏర్పాటు చేసుకున్నదని పామర్రులో ఏర్పాటు చేయుటకు రిజర్వు బ్యాంకు అనుమతికోసం ఇంతకాలం వేచియున్నామని ఆయన తెలియజేశారు.

సత్యవేడు సమితికి శ్రీనివాసులురెడ్డి ఎన్నిక

శ్రీకాళహస్తి, జూన్ 21 : చిత్తూరు జిల్లాలోని సత్యవేడు పంచాయితీ సమితికి శ్రీ పిళ్ళమర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షులుగా తన సమీప ప్రత్యర్థి శ్రీ ఎన్. భాస్కర రెడ్డిపై 13 వేల వోట్ల మెజారిటీతో గెలిచారు.

ఆరేళ్ళ బాలుని పూర్వజన్మ స్మృతులు

భరత్‌పుర్, జూన్ 21. ఆగ్రాలోని ఒక పత్రికా దుకాణం యజమాని శ్రీ లక్ష్మణ్ ప్రసాద్ అగర్వాల్ కుమారుడు తన పూర్వ జన్మ మిత్రుడు చెప్పిందని అభ్యర్థన మేరకు తులు చేశాడు. అతని వయస్సు 6 ఏండ్లు.

ఇప్పుడతని లక్ష్మీదుర్గుడు తమ పుత్రుని వెంటపెట్టుకొని భరత్‌పూర్ లోనున్న పూర్వజన్మలోని కుటుంబం వారి గురించి వాకిలు చేస్తున్నారు.

ఒకేస్థిని ఎంపిక్కిరుచ్చుడే తన పూర్వజన్మ నివాసం చెప్పేవాడని శ్రీ అగ్రవాల్ తెలిపారు.

తాను పూర్వజన్మలో భరత్‌పుర్‌లో వుండే బాబూలాల్ పాల్యలుగనీ, టాకూర్ ఎలాగన్నిడనీ, తనకు రెండు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారనీ మొదటి భార్య చనిపోగా రెండవసారి పెళ్లిచేసుకొన్నానని, ఇద్దరు తోబుట్టువులనీ, మొదటి కుమారుడు పేరు రాజ అనీ ఈ బాలుడు అంటున్నాడు.

ఒకరోజు ఆగ్రా మండీ కోవా, ముగ్గురు వీతిచ్చేందుకై నేను నాకుమారుడు రిక్షాలో వెళ్ళగా బస్సుగుద్దుకొనడనీ, తరువాతి తనను ఆసుపత్రిలో చేర్పించారని బాలుడు తనగత జన్మలోని అంతిమ ఘట్టాన్ని వివరిస్తున్నాడు.

పూర్వజన్మలో తాను భారత్‌పూర్‌లో ఒక ధర్మశాల నిర్మించాడనీ, ఇంకా అందులో ఒక దూంటేదు ఏలనీ వున్నదని అంటాడు.

బాలుడు నడుకొనేటప్పుడు మట్టిలో దూలం చేస్తూవుంటాడని, ఎందుకలా చేస్తున్నావని అడిగితే తాను కట్టిన ధర్మశాలలో ఒకటూంటుక్కువ పడిందనీ, దానికి నీర్మాటు చేయాలని అంటాడని శ్రీ అగర్‌వాల్ తెలిపారు.

తనకుమారుడు చాలా మార్పు సుస్పష్టగావుంటాడనీ, ధీర్ఘాలోచనలో వుంటాడనీ, ఒక్కొక్కసారి నా ఇంటికి ఏనుగు తీసుకు వెళ్ళమని పోరుపెడ్తాడని అయిన అన్నారు.

ఒకరోజు ఆగ్రాలో పైమానిక విన్యాసం చూపించేందుకు తీసుకువెళ్ళగా ఒక వారస్తాపద్ద అగి ఇక్కడేనా కు బస్ ప్రమాదం జరిగిందనీ, ఒకబర్డీ వాడు తనను ఆసుపత్రికి తీసుకు వెళ్ళాడనీ, తనకుమారుడు చెప్పాడని శ్రీ అగర్‌వాల్ తెలిపారు.

వెంకగా అక్కడ ఒకబర్డీ దుకాణం దొరికిందనీ, బాలుడు దర్శినిని చూసి ఇదుగు కాదనీ, నిన్ను ఆసుపత్రికి చెర్పిన దర్శినీ కడ్డం లేదనీ అన్నాడు.

తన తండ్రికి గడ్డంవుండేదని కానీ అతను చనిపోయి 6 సంవత్సరాలు అయ్యిందని దర్శినీవాడు తెలిపినట్లు అగర్‌వాల్ అన్నాడు.

శ్రీ అగర్‌వాల్ ఇప్పుడు కొడుకు లున్నారు వచ్చేతారని అనిగల జన్మ కుటుంబం గురించి భరత్‌పుర్ వాకబు చేస్తున్నాడు కానీ, ఇంత వరకు ఆచూకీ దొరకలేదు.

(పి. .స.)

వరకట్న నిరోధానికి కృషి: భవనం విజ్ఞప్తి

నర్సాపురం, జూన్ 21 : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ భవనం వెంకట్రామిరెడ్డి నిన్న సాయంత్రం నరసాపురం పట్టణంలో సంఘ సంస్కర్త హిందూ వితంతు పునర్వివాహ స్త్రీ విద్యకు సుమారుగా అర్ధశతాబ్దం నుండి అవిరళ కృషి సల్పుచున్న శ్రీ అడ్డేపల్లి సర్వి సెట్టిగారి నిలువెత్తు కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో శ్రీ భవనం వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, నేటి యువతీయువకుల సంఘాన్ని పీడిస్తున్న వరకట్న పిశాచాన్ని తొలగించేందుకు వరకట్నంతీసుకోబోమని ప్రతిజ్ఞ బూనాలని ఉద్బోధించారు.

స్త్రీల బి యిడి కళాశాల గురించి పరిశీలిస్తామని హామీయిచ్చారు.

సభకు పంచాయితీరాజ్యశాఖ మంత్రి శ్రీ పరకాల శేషావతారం అధ్యక్షత వహిస్తూ సంఘ సంస్కర్త నిరంతరత్యాగి అని దేశ, స్వరాజ్య సేవకన్నా సంస్కర్త సేవమిన్న అని స్త్రీలకు బి. ఇడి కళాశాల స్థాపనకై శ్రీ సెట్టిగారి ఏళ్ళక కడపటివాంచను పూర్తి చేయాలని విద్యామంత్రిని కోరారు.

శ్రీయుతులు బి. దానం (జిల్లా కలెక్టరు) ప్రఖ్యాతనాస్యనటుడు శ్రీ అల్లూరామలింగయ్య శ్రీ కె. వెంకట శ్రీరామమూర్తి ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు.

సన్మానితులు శ్రీ ఎ. ఎన్. సెట్టితమకు ఒసంగిన సన్మానానికి ఉచిత రీతిని సమాధానమిస్తూ 'నేను కేవలం భగవంతుని సేవకుడను. స్త్రీలకు బి. ఇడి. కళాశాలను మంజూరు చేయవలసిందిగా విద్యామంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను' అన్నారు.

కుమారి ఎం. శాంతమ్మ, శ్రీ జి. వి. కె. రామారావు, కె. వి. శ్రీరామమూర్తి సన్మాన పత్రాలు సమర్పించారు.

బందరులో ఉప్పు పరిశ్రమ నిర్మాణం

మచిలీపట్నం, జూన్ 21 : ఇక్కడ ఏర్పాటుచేయ ఉప్పు పరిశ్రమలో యంత్రాల బిగింపు పనులు పరిపూర్తి అయినాయి. వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభిస్తామని, ముందుగా వెయ్యి టన్నుల ఉత్పత్తి చేస్తుందని రీజియన్ డివిజనల్ అధికారి శ్రీ ఎ. పెద్దుబాబు రెడ్డి తెలిపారు.

ఇక్కడ భారీ ఎత్తున ఏర్పాటు కాబోయే సోడా యాష్ ఫ్యాక్టరీకి అనువైన స్థలాలు మరుడు ప్రాంతాల్లో చూడవలసి ఈ నెల ఖరు. ఈ స్థలాలలో ఫ్యాక్టరీకి అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసేందుకు సాంకేతిక నిపుణులు రాబోతున్నట్లు శ్రీ మధుసూదన్ రెడ్డి చెప్పారు.

శ్రీ కురిచేటి సత్యనారాయణకు వార్తా శిట్టిగారికి కనకాభిషేక సన్మానం కావించారు. ప్రొఫెసర్ జి. వి. ఎల్. ఎన్. శర్మ రచించిన డిగ్రేట్ ఇండియన్ రిఫార్మర్ అనువుస్తకాన్ని విద్యామంత్రి ఆవిష్కరించారు.

ఎం ఎస్. ప్రభాకర్ రచించిన పద్యకావ్యాన్ని బి. దత్తాత్రేయులు ఆవిష్కరించారు. అనేక సంస్థలవారు శ్రీ ఎ. ఎన్ శెట్టి గారిని పూలమాలలతో సత్కరించారు.

కాంగ్రెస్ (ఐ) కార్యకర్తల్లో పెల్లుబికిన ఉత్సాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 21: ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య శనివారం నాటి రాత్రి విజయవాడ నుంచి అవనిగడ్డ వెళ్ళేటప్పుడు త్రోవ పొడవునా అనేక చోట్ల పార్టీ కార్యకర్తలు, ఇతరులు అపారమైన అభిమానాన్ని ప్రదర్శించారు.

సమితులకు జరిగిన ఎన్నికలలో గెలుపొందినవారు కూడా శ్రీ అంజయ్యపట్ల తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

మామూలుగా నిర్ణయించబడిన కార్యక్రమంలో తేనపట్టికీ ముఖ్యమంత్రి అనే చోట్ల కొద్దిగా ఆగి కార్యకర్తలు, అభిమానం అభిమానాన్ని అందుకోవలసి వచ్చింది.

పంచాయితీ సంస్థల ఎన్నికలను ధైర్యంగా నిర్వహించిన శ్రీ అంజయ్యపట్ల పలువురు ప్రేమాభిమానాలను కురిపించారు.

ఉయ్యూరులోను, పామర్రులోను ముఖ్యమంత్రిని కొంతసేపు ఆపి, చిన్న చిన్న సభలను నిర్వహించి, పలువురు పుష్పమాలలు సమర్పించారు.

కూచిపూడి వద్ద అధిక సంఖ్యలో ప్రజలు చేరి శ్రీ అంజయ్యకు స్వాగతం పలికారు.

పల్లపల్లిలో శ్రీ అంకినీడుప్రసాద్ ఘన స్వాగతం ఏర్పాటు చేశారు. కోటఅందంగా అలంకరించారు. లోపల షామియానాలు వేసి, ముఖ్యమంత్రి బృందానికి తేనీరు అందజేశారు. బాణాసంచా కాల్చారు.

అవనిగడ్డలో జీ పు ను పూలరథంగా అలంకరించి ముఖ్యమంత్రిని పూరేగింపుగా, బాణాసంచా వెలుగులు, బ్యాండువాయిద్యాల ధ్వనుల మధ్య తీసుకొని వెళ్లారు.

అవనిగడ్డలో శ్రీ మండలి ఒక సందర్భంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో ఎక్కువ సేపు గడిపి వివరగా, తమ ప్రాంతానికి వచ్చినందున ఎక్కువ సమయం మిగలలేదని, త్రోవలో అడ్డుకట్టలు వేసుకొని మధ్యవారు సాగుచేసుకొంటుంటే, కాలువచివరి వారి పరిస్థితిగా ఉంటున్నదని చమత్కరించారు.

త్రోవ పొడవునా పోలీసు బందోబస్తు మాత్రం లాపెద్ద ఎత్తున ఏర్పాటు చేయబడి ఉండటం కన్పించింది.

శ్రీ మండలి తమను మంత్రిపదవి కోసం ఎప్పుడూ అడగలేదని శ్రీ అంజయ్యమాటల సందర్భంలో అన్నారు.

దరంలో అగ్ని ప్రమాదం

మచిలీపట్నం, జూన్ 21 : యిక్కడి సర్కారు తోటలో అగ్ని ప్రమాదం సంభవించి 3 పెద్ద యిళ్ళు, ఒక గడ్డివాము అగ్నికి ఆహుతి అయ్యాయి కృష్ణా కలెక్టరు పర్సనల్ అసిస్టెంట్ ఫేదారు శ్రీ వీరాస్వామి, అతని కుమారుని యిళ్ళు కూడా అగ్ని ప్రమాదానికి గురి అయిన వాటిలో ఉన్నాయి. నష్టం సుమారు 7వేల రూపాయలు ఉంటుందని ఫైర్ ఆఫీసరు శ్రీ అడపా మాధవరావు చెప్పారు.

ఈ ప్రమాదం అరికట్టడంలో స్థానిక స్త్రీలు— పురుషులు చేసిన చొరవ సహాయం ప్రశంసనీయమని, లేనిచో ప్రమాదం లక్షలాది రూపాయలు నష్టం తెచ్చేదని, అగ్నిమాపక దళాధికారి చెప్పారు.

చాలాకాలంగా సర్కారు తోటలో సక్కా భవనాలతో సహా వందలాది కుటుంబాలున్నా వీరికి సదుపాయం లేదని— లోపల వైపు విద్యుత్ సౌకర్యాలు లేవని అక్కడివారు చెప్పారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor: S. Radhakrishna Phones: P. B. X: 61247 & 61248 and 75667.

బందరులో టెలిఫోన్ సేవలు: దారుల ఇక్కట్లు

బందరు, జూన్ 21 : కృష్ణా జిల్లా కేంద్రమయిన మచిలీపట్నంలో గత 3 మాసాలుగా పోస్టు పరిగణనచేయక వినియోగదారులు కష్ట—నష్టాలు పడుతూ ఫిర్యాదులు చేసినా ఈ శాఖ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నదని తెలుస్తున్నది. రావలసిన నెంబరు పిలవాలంటే పోను పలకవు అత్యవసరమైన మోడ నెంబరు డయిలు అయితే అది రాంగ్ నెంబరురావటం, యిదేమని మరో అవస్థతో ఎత్తేంజిని పిలిస్తే అదీ రాంగ్ నెంబరు రావటం, రోజుల తరబడి ప్రయత్నించగా మెయిన్‌టయినెన్సు నెంబరు దొరికినా వారికి చెప్పుకున్నా చేస్తున్నాం, చూస్తున్నాం, మెకానిక్‌ను పంపుతున్నామంటూచెప్పటం, వోవేళవచ్చిన వ్యక్తి అంతా పరిచేశానని తానే నెంబరు త్రిప్పటం అదీరాంగ్‌నెంబరు రావటంతో మళ్లీ వస్తానని వెళ్లడంయిక్కడమామూలయింది లోకల్‌కాల్ యిలావుంటే ఎస్. టి. డి.ల విషయం యింతకంటే అధ్వాన్నంగా తయారయినాయి. ఒకటిలేదా రెండంతెలు డయిల్ కాగానే రింగు కావటం సర్వసాధారణంగా ఉంది.

పరిస్థితిని చక్కదిద్దటంలో ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నది తెలియక పోయినా, టెలిఫోన్లశాఖ పురోగతి అంటూ వ్యాసాలు, ప్రసంగాలు చేయటం జరుగుతున్నది.

విస్తరణపేరుతో జరుగుతున్న ఈ శాఖ తీరుతో అధికారి పదవులు సృష్టించబడుతున్నాయేగాని, తదనుగుణంగా సిబ్బంది పెంచటం, సరైన సామాగ్రిలేకపోవటం జరుగుతున్నట్లు వినికిడి.

—:o:—

సభలు—సమావేశాలు

విజయవాడ, జూన్ 20. జూన్21నుంచి జూలై 1 వరకు శివరాత్రి కృష్ణ క్షేత్రంలో రోజూ సాయంత్రం 6.30.కి శ్రీముల పట్ల పదాభినాత్రిగారిచే హరికథాగానం.

మున్సిపల్ ఎన్నికలు : 25న ప్రతిపక్షాల సమావేశం

విజయవాడ, జూన్ 21: విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలలో పర్సుబాట్లన గూర్చి 25 న ఇక్కడ ఆంధ్ర రత్న భవనంలో ప్రతిపక్ష పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులవారుల విస్తృత సమావేశం జరుగుతుంది.

ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు ఇక్కడి పాలక సర్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడాలని నిర్ణయించారు.

వృద్ధ కళాకారిణుల పట్ల ఉదాత

విశాఖపట్నం, జూన్ 21 : ఒకనాడు ప్రసిద్ధ కళాకారిణులుగా ఉండి, నేడు వృద్ధాప్యంలో మరుగునపడి, ప్రఖ్యాత సర్కస్ మణులను పరిశోధించే కార్యక్రమం క్రింద మెదక్ జిల్లాలోని గౌరవరం గ్రామం వెళ్లాం. గౌరవరంలో ఒక అర్ధ శతాబ్దం కిందట ప్రసిద్ధ సర్కస్‌మణులుగా లభించే సన్మానాలు పొందిన శ్రీమతి రమామణి, వెంకటమ్మ ఉన్నారు. ఆగమ శాస్త్రాలలోని పంచరాత్రాగమ శాస్త్రం ప్రకారం శాస్త్రీయ నృత్యాన్ని చేయడములో శ్రీమతి రమామణి, వెంకటమ్మ ఒకనాడు ప్రసిద్ధులు వారిని వెతుక్కుంటూ మేము గ్రామంలో తిరుగుతూ ఉంటే, వారు ఒకచోటకట్టెలు ఏరుకుంటూమాకు కనపడ్డారు. ఆ రోజు వంటకి కావలసిన కట్టెలు ఏరుకోవడం వారి దైనందిన కార్యక్రమం వారి వయసు 65 సంవత్సరాలకి పైగాఉంటుంది. వృద్ధాప్యంతోపాటు దారిద్ర్య బాధకూడా అనుభవిస్తున్న కళాకారిణులను ఆ పరిస్థితిలో చూచి మేం నిర్ఘాంతపోయాం అని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ అస్థాన విద్వాంసుడు, ప్రదేశ నాట్య అకాడమీ అధ్యక్షుడు అయిన శ్రీ నటరాజ రామకృష్ణ వెల్లడించారు.

ఇటీవల ఇక్కడ పత్రికా విలేఖరులతో ఆయన ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు. ఈ ఇద్దరు కళాకారిణుల దుస్థితి గమనించి ప్రభుత్వానికి పంపిన నివేదిక. 50 లు చొప్పున పెన్షన్ ఇవ్వడానికి, దీన్ని ఇంకా పెంచడానికి త్వరలో చర్య తీసుకోడానికి నిర్ణయించాం అని ఆయన తెలియజేశారు.













160 వ రోజు



236 వ రోజు